ముస్లింలు సుఖ సంతోషాలతో ఉండాలి

ఇఫ్తార్ విందులో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ముస్లింలకు ఖర్జూర తినిపిస్తున్న ఎమ్మెల్యే పల్లా

జనగామ చౌరస్తా, మార్చి 20 : ముస్లింలు సుఖ సంతోషాలతో ఉండాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ ఆవరణలో ఉన్న జామియా మజీద్‌లో మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సమానమని అన్నారు. మజీద్‌కు నిర్మాణాన్ని చేపడుతానని హామీ ఇచ్చారు. అనంతరం ఖర్జూరాలు తినిపించారు. ముస్లిం పెద్దలు, యువకులు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

తానూనాయక్ చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి

తానూనాయక్ స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దేవరుప్పుల, మార్చి 20: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుడు జాటోత్ తానూనాయక్ చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబునాయక్ అన్నారు. తానూనాయక్ స్వగ్రామం ధర్మాపురంలో బుధవారం 74వ వర్ధంతిని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నిర్వహించారు. సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్‌నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా రాంబాబునాయక్, సేవాగఢ్ పీఠాధిపతి రమేశ్ మహారాజ్, ఎస్పీ నాయక్, ప్రొఫెసర్ రాజారాం పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ధర్మాపురం ధూప్‌సింగ్ తండాలో రైతాంగ పోరులో రజాకార్ల కాల్పుల్లో జాటోత్ సోమ్లానాయక్, రెడ్యానాయక్, అజ్మీరా బాల్‌రాం, బోడ గోల్యా, ధరావత్ కిషన్ అమరులు కాగా ఆ స్థలంలో తానూనాయక్ వర్ధంతి నిర్వహించారు. ధర్మాపురం ప్రధాన వీధిలో ఉన్న ఆయన స్తూపం వద్ద నివాళులర్పించారు. తానూనాయక్ తమ్ముడు, స్వాతంత్ర్య సమర యోధుడు దర్యానాయక్ ఇంటికి వెళ్లి ఘనంగా సన్మానించారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో పలువురు మాట్లాడుతూ తానూనాయక్ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. సేవాలాల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరశురాంనాయక్, సికిందర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాంనాయక్, తానూనాయక్ వారసులు, కుటుంబ సభ్యులు జాటోత్ బాపూజీ, రాంచందర్, ఆనంద్, అజ్మీరా హరియా, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ మహేందర్, భూక్యా రాజు, విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లవుడ్యా అనిల్ చౌహాన్, నర్మెట మండల అధ్యక్షుడు రమేశ్‌నాయక్, భిక్షపతి, తరిగొప్పుల సేన అధ్యక్షుడు అల్పతి, దేవరుప్పుల అధ్యక్షుడు కున్సోతు బీకూ, గుగులోత్ శ్రీనివాస్, రవి, సంతోష్ ఉన్నారు.

తల్లిదండ్రులను చూసేందుకు వస్తూ..

- రైలుకింద కింద పడి కొడుకు మృతి
- నాలుగు రోజుల తర్వాత వెలుగులోకి ఘటన

బోయినిపల్లి శ్రీనివాస్ (ఫైల్)

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 20: సికింద్రాబాద్‌లో రైల్వే శాఖలో పనిచేస్తున్న ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు రైలుకింద పడి మృతిచెందాడు. నాలుగు రోజుల క్రితం ఈ ప్రమాదం జరగ్గా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. స్టేషన్ ఘన్‌పూర్ మండలం కొత్తపల్లికి చెందిన బోయినిపల్లి శ్రీనివాస్(42) సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ట్రాలీమెన్‌గా పనిచేస్తున్నాడు. భార్య లావణ్య, కుమారుడు, కుమార్తెతో సికింద్రాబాద్‌లో నివసిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం స్వగ్రామమైన కొత్తపల్లిలోని తల్లిదండ్రులను చూసేందుకు మౌలాలిలో ట్రైన్ ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు రైలుకింద పడి మృతిచెందాడు. రైల్వే పోలీసులు గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదు చేశారు. మృతుడి కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా అతడి ఆచూకీ లభించకపోవడంతో మల్కాజ్‌గిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు మౌలాలి రైల్వేస్టేషన్‌లో రైలుకింద పడి మృతిచెందినట్లు గుర్తించారు.

నష్కల్ ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం

చిల్పూరు, మార్చి 20: మండలంలోని నష్కల్‌లో సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులను చైర్మన్ కోరుకొప్పుల హరికిషన్, ఎంపీటీసీ పాశం శిరీషా సురేశ్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం చుట్టూ నీరు ఉండి భక్తులు ఇబ్బంది పడుతున్నందున మొరం పోసినట్లు తెలిపారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కురపాటి సాంబయ్య, లింగంపల్లి సమ్మక్క-సారలమ్మ డైరెక్టర్ రంగు సురేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

CHANGE OF SURNAME
I, THALLURI KRISHNAIAH S/o Bhadraiah R/o Warangal My surname Wrongly Entered as Talluri, instead of THALLURI in my SSC Memo. My name is well known as THALLURI @ TALLURI KRISHNAIAH.

ఉచిత వైద్య శిబిరం

★మార్చి 22, 23 శుక్ర, శనివారం ఉచితంగా డెంటల్ OP చూడబడును. ఉచితంగా డెంటల్ మందులు ఇవ్వబడును. యోగనంద హాస్పిటల్, DLR గార్డెన్ ప్రక్కన, ములుగు. సెల్: 7901234546.
NTW-322934

WANTED

jobs Apply Now!

★BS ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీలో పనిచేయుటకు చురుకైన రిసెప్షనిస్ట్, బిజినెస్ డెవలపర్స్, అసిస్టెంట్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ (స్త్రీలు/పురుషులు) అర్జెంటుగా కావలెను. VRS వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వబడును. Cell: 7799777394
NTW-000

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఎన్నికల కోడ్ తప్పనిసరిగా పాటించాలి

జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ బాషా

చీట కోడూరు రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మార్చి 20: పార్లమెంట్ ఎన్నికల కోడ్ తప్పనిసరిగా పాటించాలని జనగామ జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలపై పూర్తి అవగాహన ఉంటే ఎన్నికలను మరింత పకడ్బందీగా నిర్వహించవచ్చన్నారు. ఫ్లయ్యింగ్ సర్వేలైన్స్, స్టాటిస్టికల్ సర్వేలైన్స్, వీడియో సర్వేలైన్స్ బృందాల పర్యవేక్షణ పటిష్టంగా ఉండాలన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వీకరించి రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. డబ్బు, మద్యం పంపిణీ అవుతున్నట్లు, అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారించుకున్న తర్వాతే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

రిజర్వాయర్ పరిశీలన

జనగామ చౌరస్తా: జనగామ పట్టణ శివారులోని చీట కోడూరు రిజర్వాయర్‌ను బుధవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. రిజర్వాయర్ ఆయకట్టు, డ్యామ్ నుంచి సరఫరా అయ్యే తాగునీటిపై సంబంధిత అధికారులను అడగ్గా, ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి స్టేషన్‌ఘన్‌పూర్, అశ్వరావుపల్లి మీదుగా చీటకోడూరు రిజర్వాయర్‌లోకి నీరు చేరుతుందని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వాయర్‌కు సంబంధించిన మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ కోసం 75ఎకరాలు పరిశీలనలో ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ఎస్సారెస్పీ అధికారులతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం గండి రామారం రిజర్వాయర్‌కు నీటి పంపింగ్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎస్ఈ సుధీర్, ఈఈలు మంగీలాల్, రవి, ఏఈ రాజేశ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం

జనగామ చౌరస్తా : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జనగామ కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా మీడియా సెంటర్‌ను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వరంగల్, భువనగిరి పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ) ఏర్పాటు చేసి, దాని ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు అభ్యర్థి ఎన్నికల వ్యయంలో నమోదు చేయనున్నట్లు తెలిపారు. శాటిలైట్ చానల్, కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, ఈ-పేపర్ ప్రకటనలతోపాటు బల్క్ ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్‌లు, ఇతర ఆడియో-వీడియో విజువల్స్‌ను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాతే అభ్యర్థులు విడుదల చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ఇన్‌చార్జి డీపీఆర్వో బండి పల్లవి, అదనపు పౌర సంబంధాల అధికారి శ్రీనివాసరావు, దివ్య, ఎంసీఎంసీ కమిటీ సభ్యులు శ్రీధర్, కన్న పరశురాములు, మణి కుమార్ పాల్గొన్నారు.

సమ్మయ్యను సన్మానిస్తున్న అధికారులు

పద్మశ్రీ గడ్డం సమ్మయ్యకు అధికారుల సన్మానం

దేవరుప్పుల, మార్చి 20: పద్మశ్రీ గడ్డం సమ్మయ్యను దేవరుప్పుల మండల అధికారులు ఘనంగా సన్మానించారు. అప్పిరెడ్డిపల్లికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ అవార్డును ప్రకటించింది. ఈ నేపథ్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్సై చెన్నకేశవులుతోపాటు వివిధ శాఖల అధికారులు ఘనంగా సన్మానించారు. సమ్మయ్యకు పద్మశ్రీ రావడంతో మండలానికి జాతీయ స్థాయి గుర్తింపు వచ్చిందన్నారు. ఏపీఎం వెంకట్‌రెడ్డి, ఎంపీవో సురేశ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్, ఆర్ఐ ఆంధ్రయ్య ఉన్నారు.

నక్కవానిగూడెం మత్స్యశాఖ కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట, మార్చి 20 : నక్కవానిగూడెం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని మంగళవారం సాయంత్రం ఎన్నుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారిగా సీనియర్ ఇన్‌స్పెక్టర్ కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ సీహెచ్ స్వర్ణలత వ్యవహరించారు. సంఘం కొత్త అధ్యక్షుడిగా పంబాల సిద్ధులు, ఉపాధ్యక్షుడిగా గొడుగు మహేందర్, ప్రధాన కార్యదర్శిగా పంబాల మల్లేశం, డైరెక్టర్లుగా యాదగిరి, శ్రీధర్, ప్రవీణ్, నాగరాజు, ప్రశాంత్‌ను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. పంబాల రాములు, నరేశ్, నవీన్, గొడుగు రాములు పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకుంటున్న రిటైర్డు ఉపాధ్యాయుడు బ్రహ్మచారి

రిటైర్డ్ టీచర్ బ్రహ్మచారికి డాక్టరేట్

బచ్చన్నపేట, మార్చి 20: మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఉప్పలోజు బ్రహ్మచారికి తెలుగు లిటరసీలో గౌరవ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో డాక్టరేట్‌ను కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథి పవన్‌కల్యాణ్, నిర్వాహకులు మిల్సన్ చేతులమీదుగా అందుకున్నారు. ఆలూరి కల్చరల్, సోషల్ ఆర్గనైజేషన్, ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్, తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బచ్చన్నపేటకు చెందిన రిటైర్డ్ డ్రాయింగ్ టీచర్ బ్రహ్మచారికి డాక్టరేట్ రావడంపై ఎంపీటీసీ నల్లగోని పుష్ప బాలకిషన్‌గౌడ్, ఆల్వాల రాధ ఎల్లయ్య, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

పాలకుర్తి, మార్చి 20: మండల కేంద్రంలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్ కోరారు. బుధవారం కార్యకర్తలతో కలిసి దవాఖానను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మండలంతోపాటు పక్క మండలాల నుంచి ప్రజలు ఇక్కడికి వస్తుంటారని తెలిపారు. ప్రసుతం గర్భిణులకు సేవలు అందిస్తున్నప్పటికీ స్కానింగ్ సెంటర్ లేకపోవడంతో దూరప్రాంతాలకు వెళ్లడంతో ఆలస్యమవుతోందని తెలిపారు. పూర్తి స్థాయిలో డాక్టర్లను నియమించడంతోపాటు స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

బచ్చన్నపేట, మార్చి 20: మండలంలోని కొన్నె రహదారి ఎల్లమ్మ ఆలయం వద్ద ఆరు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రం నుంచి వట్టిపల్లికి అదే గ్రామానికి చెందిన గుగులోత్ శంకర్ టాటాసుమోలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం మేరకు పట్టుకున్నారు. అందులో ఉన్న ఆరు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఏప్రిల్ 26 నుంచి దుర్గా మాత పండుగ

జనగామ చౌరస్తా, మార్చి 20: పట్టణంలోని బతుకమ్మకుంట విజయ దుర్గా మాత పండుగ ఉత్సవాలను వచ్చే నెల ఏప్రిల్ 26, 27, 28 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు బుధవారం దేవాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆలయ పురోహితుల సూచన మేరకు ఈ తేదీలను ఖరారు చేసినట్లు కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. దేవాలయ కమిటీ, ఉత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో పద్మశాలీలకు ప్రాధాన్యమివ్వాలి

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు వేముల బాలరాజునేత

రఘునాథపల్లి, మార్చి 20 : పార్లమెంట్ ఎన్నికల్లో పద్మశాలీ కులస్తులకు టికెట్ ఇవ్వాలని తెలంగాణ పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల బాలరాజు కోరారు. బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పద్మశాలీలు అత్యధికంగా ఉన్న పార్లమెంట్ నియోజకవర్గాల్లో టికెట్లు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. బడ్జెట్ సమావేశంలో పద్మశాలీ కార్పొరేషన్‌కు రూ.2500కోట్లు కేటాయించాలని కోరారు. పద్మశాలీలకు గుర్తింపు కార్డులతోపాటు బ్యాంకు రుణాలు అందించి ఆదుకోవాలన్నారు. రాష్ట్ర నాయకులు సామల పరమేశ్వర్, క్యామ వెంకటరమణ, పరికిపండ్ల అశోక్, గడ్డె వెంకటరామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు : ఆర్డీవో

నాయకులకు సూచనలిస్తున్న ఆర్డీవో వెంకన్న

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 20: ఎన్నికలు కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో డీఎస్ వెంకన్న హెచ్చరించారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి డీఎస్ వెంకన్న అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమ నిబంధనలతో పాటు ఎన్నికల కోడ్ సమయంలో పాటించాల్సిన నియమాలను వారికి తెలియజేశారు. పార్టీల జండాలు, ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్‌ను తొలగించినట్లు పేర్కొన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6గంటల వరకు మైకులు, డీజేలు, ప్రచార రథాలు నడపొద్దన్నారు. ఎన్నికల డీటీ రాజేశ్, రాజకీయ పార్టీల నాయకులు తెల్లాకుల రామకృష్ణ, వెంకట్, గాదే పృథ్వీ, తోట రమేశ్ పాల్గొన్నారు.

చిల్పూరు ఆలయంలో ప్రత్యేక పూజలు

పూజలు చేస్తున్న అర్చకులు

చిల్పూరు, మార్చి 20 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నాలుగోరోజు ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం యాగశాల ప్రవేశం, ద్వారతోరణం పతాక పూజ, ధ్వజారోహణం, గరుడముద్ర, తీర్థప్రసాద భేరీపూజ, దేవతాహ్వాన గోష్టి, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యులు సంగోజు మోహనాచారి, పెద్ది నారాయణ, పుల్యాల నారాయణరెడ్డి, జక్కుల రాజశేఖర్, మధు, గాజుల రజిని, బీ బాలరాజు, పీ కిరణ్‌రెడ్డి, మేకల మల్లేశం, ఎల్లయ్య, సత్యనారాయణ, బీ వికాస్‌రెడ్డి, ఉప్పరి గణేశ్, ఆలయ అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

సమష్టిగా ఆలయాలను నిర్మించుకోవాలి

భూమి పూజ చేస్తున్న మారుజోడు రాంబాబు

రఘునాథపల్లి, మార్చి 20 : సమష్టి కృషితో ఆలయాల నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని రైతుబంధు సమితి జిల్లా కమిటీ మాజీ సభ్యుడు మారుజోడు రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని మంగళిబండ తండా, దుబ్బతండా గ్రామాల్లో నిర్మించే జగదాంబమాతా, సేవాలాల్ మహారాజ్ దేవాలయాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండావాసుల ఆరాధ్య దైవాల ఆలయాల నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాజీ సర్పంచ్ పద్మా ప్రకాశ్‌రెడ్డి, కిషన్, యాకయ్య, వినోద్, చంద్రు, నర్సింహ, మల్లేశ్, రామచందర్, భూదాత రవి, నీలమ్మ పాల్గొన్నారు.

మంత్రి 'పొంగులేటి'ని కలిసిన వైస్ ఎంపీపీ

మంత్రిని సన్మానిస్తున్న సుధీర్‌రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 20: హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరినట్లు సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు.

ఘనంగా పోషణ పక్షోత్సవాలు

కొడకండ్ల : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నాగశేషాద్రిసూరి

కొడకండ్ల/ దేవరుప్పుల/ చిల్పూరు/ రఘునాథపల్లి/బచ్చన్నపేట, మార్చి 20: జిల్లాలో పోషణ పక్షోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం కొడకండ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, దేవరుప్పుల, చిల్పూరు మండల కేంద్రం, బచ్చన్నపేట మండలం కొన్నె, పాల్‌నగర్‌లోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌష్టికాహారమైన చిరుధాన్యాలు, కూరగాయలు, ఆకు కూరలను ప్రదర్శించారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. కొడకండ్ల ఎంపీడీవో నాగశేషాద్రి సూరి, మెడికల్ ఆఫీసర్ హరికృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఏపీవో నరిగే కుమారస్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళ, దేవరుప్పులలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్వరున్నీసా బేగం, పౌష్టికాహారం గురించి వివరించారు. సఖీ కేంద్రం కోఆర్డినేటర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు సులోచనా రాణి, శోభారాణి, అంజమ్మ, భాగ్యలక్ష్మి, సునీత, మాధవి, వీవోఏ హేమలత, చిన్నపెండ్యాలలో అంగన్‌వాడీ టీచర్లు ఎస్ రేణుక, ఏ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి శేషికుమార్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మంజుల, డాక్టర్ సుమలత, ఏఎన్ఎం సునిత, రఘునాథపల్లిలో వెల్ది అంగన్‌వాడీ టీచర్ రజిత, బచ్చన్నపేటలో ఎంపీడీవో రఘురామకృష్ణ, ఏసీడీపీవో విక్టోరియా, సూపర్‌వైజర్లు కవిత, మనోహర, డాక్టర్ మమత, కార్యదర్శి ఉపేందర్, అంగన్‌వాడీ టీచర్లు పస్తం లక్ష్మి, పర్వతం భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

నర్మెటలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో కొమురయ్య

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

నర్మెట, మార్చి 20 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంతోపాటు హన్మంతాపూర్, వెల్దండ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను జనగామ ఆర్డీవో కొమురయ్య బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీటి సౌకర్యాలపై ఆరా తీశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, దివ్యాంగుల కోసం ర్యాంపులు, వీల్‌చైర్లు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అన్ని వసతులు కల్పించాలని తహసీల్దార్ మహిపాల్‌రెడ్డిని ఆదేశించారు. ఆర్ఐ నర్సింహ, వీఆర్ఏలు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డీవో

బచ్చన్నపేట : మండల కేంద్రంతోపాటు పోచన్నపేట, కొడవటూరు, పోచన్నపేట, కేశిరెడ్డిపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం జనగామ ఆర్డీవో కొమురయ్య సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో వసతులపై ఆయన అడిగి తెలుసుకున్నారు. బీఎల్‌వోలు అర్హులుంటే కొత్త ఓటరుగా నమోదు చేయాలన్నారు. తహసీల్దార్ విశాలాక్షి, ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన ఏసీపీ

జనగామ రూరల్, మార్చి 20 : మండలంలోని పెంబర్తి చెక్‌పోస్టు వద్ద బుధవారం ఏసీపీ